## క్రీడలతో మానసికోల్లాసం..

- ఎస్‌జీఎఫ్ సెక్రటరీ బాబురావు
- లక్సెట్టిపేటలో జిల్లాస్థాయి ఎంపిక పోటీలు

లక్సెట్టిపేట, నవంబర్ 9 : క్రీడలు మానసికోల్లాసాన్ని పెంచుతాయని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా సెక్రటరీ బాబు రావు అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పట్ట ణంలోని మహాత్మా జ్యోతిబా పూలే, బాలికల గురుకులంలో గురువారం బాలబాలికలకు వేర్వేరుగా అండర్–19 కుస్తీ, ఖోఖో జిల్లాస్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారు. ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యా ర్థులు చదువుతో పాటు, క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, స్నేహభావంతో మెలగాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లా నుంచి సుమారు 200మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతిభ చూపిన వారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ గౌతం రెడ్డి, పీడీలు రాజేశ్, మల్లిక, రాజేశం, పీఈటీలు కార్తిక్, మమత, జాన్సీ, వరలక్ష్మి తదిత రులు పాల్గొన్నారు.


క్రీడలను ప్రారంభిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా సెక్రటరీ బాబురావు, ప్రిన్సిపాల్ గౌతం రెడ్డి

# బీసీ బంధువు కేసీఆర్

- కేసీఆర్ చేతుల మీదుగా మొదటి చెక్కు అందుకోవడం చాలా సంతోషంగా ఉంది
- రూ.లక్ష సాయం.. కులవృత్తితో మరింత అభివృద్ధి
- 'నమస్తే'తో ప్రథమ లబ్ధిదారుడు మురళి


ఆర్థిక సాయంతో కొనుగోలు చేసిన ఆధునిక యంత్రంపై కుండలు తయారు చేస్తున్న కుందారపు మురళి

కోటపల్లి, నవంబర్ 9 : 2023, జూన్ 9.. మంచిర్యాల కలె క్టరేట్ ప్రారంభోత్సవం అనంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా రూపు దిద్దుకున్న బీసీ బంధు పథకం ఆవిష్కృతం. బీసీ కులవృత్తు లను ఆదుకునేందుకు, వారికి చేయూత కల్పించి మరింత ముందుకు తీసుకెళ్లేందుకు రూపొందించిన మహోన్నత కార్య క్రమం. ఈ పథకం ప్రథమ లబ్ధిదారుడు, మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం వెలమపల్లి గ్రామానికి చెందిన కుందారపు మురళి... సీఎం కేసీఆర్ చేతుల మీదుగా చెక్కు అందుకున్నా డు. ఈ లబ్ధిదారుడు కుమ్మరి వృత్తి చేసుకుంటుండగా, కేసీఆర్ ప్రభుత్వం అందించిన సాయంతో సంతోషంగా కుల వృత్తి చే సుకుంటూ ముందుకు సాగుతున్నాడు. బీసీ బంధు పథకం ద్వారా రాష్ట్రంలోనే ప్రథమ లబ్ధిదారుడైన మురళిని 'నమస్తే తెలంగాణ' సంప్రదించగా, పథకం వల్ల కలుగుతున్న లబ్ధి, ప్రభుత్వం బీసీల కోసం చేస్తున్న కృషిని వివరించాడు.

**నమస్తే : బీసీ బంధు ఎలా ఉంది...**

**మురళి :** తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన బీసీ బంధు పథకం అద్భుతం. గతంలో ఎంతో మంది పాలకులు పాలిం చినా, ఏ ఒక్కరు కూడా బీసీల గురించి ఆలోచించలేదు. వారికి ఏం చేయాలో సోయి కూడా ఉండేది కాదు. తెలంగాణ ముఖ్య మంత్రి మా పేద బీసీల సంక్షేమం కోసం ఆలోచించి, కుల వృత్తులు అంతరించిపోకుండా ఉండేందుకు బీసీ బంధును రూపొందించిండు. మా బంధువు అయిండు. బీసీ కులస్తులకు ఒక్కొక్కరికీ రూ.లక్ష సాయాన్ని అందజేసి, అండగా నిలిచిండు.

**నమస్తే : బీసీల కోసం ప్రభుత్వం చేస్తున్న పథకాలు ఏ మేరకు ఉపయోగపడుతున్నాయి?**

**మురళి :** గతంలో ఏ ప్రభుత్వాలూ బీసీలను పట్టించుకో లేదు. దీంతో కులవృత్తులపై ఆధారపడిన వారు తీవ్ర ఇబ్బం దులు పడాల్సి వచ్చింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ బీసీలకు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారు. కులవృత్తులను ప్రోత్సహించడం, మాకు ఆర్థిక సాయం చేయడం చాలా ఆనందంగా ఉంది. సర్కారు అందిస్తున్న సాయం మా ఉపాధిని మెరుగుపర్చడానికి ఎంతో ఉపయోగ పడుతున్నది.

**నమస్తే : ప్రస్తుతం ఉపాధి ఎలా ఉంది..?**

**మురళి :** మాది మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం వెల మపల్లి. కుమ్మరి వృత్తి చేసుకుంటున్న. నేను, భార్యతో కలిసి కుండలు, రంజన్లు, ఇతర మట్టి వస్తువులు తయారు చేస్తా. నాకు ముగ్గురు పిల్లలు. వారు చదువుకుంటున్నారు. శుభకా ర్యాలకు ఐరేండ్ల కుండలతో పాటు గృహప్రవేశాలకు ఉపయో గపడే కూరాడు కుండలు, మల్లన్న కుండలు, గరిగబుడ్డి, కోలు గడిమంత, మల్లన్న బోనాల కుండలతో పాటు కుందులు, పెసర్లు వేయించే మంగుళం వంటివి తయారు చేస్తుంటాం. ప్రస్తుతం దీపావళి పండుగ ఉండడంతో ప్రమిదలు, కుండలు తయారు చేస్తున్నాం.

**నమస్తే : ప్రభుత్వ సాయాన్ని ఎలా ఉపయోగించుకున్నారు..**

**మురళి :** తెలంగాణ ప్రభుత్వం నాకు బీసీ బంధు ద్వారా అందించిన సాయంతో నా ఉపాధి మెరుగైంది. ప్రభుత్వం అందించిన రూ.లక్ష సాయంతో విద్యుత్‌తో కుండలు తయారు చేసే యంత్రాన్ని కొనుగోలు చేసిన. కుండలు తయారు చేసే యంత్రం లేకపోవడంతో పాత పద్ధతిలో కుండలు తయారు చేయడం చాలా శ్రమతో కూడుకున్న పని. పాత పద్ధతిలో రోజుకు 10 నుంచి 15 కుండలు చేస్తే కొత్త యంత్రం ద్వారా రోజుకు 30 నుంచి 50 వరకు కుండలు తయారు చేస్తున్నా. ఇలా తయారు చేసిన కుండలను ఇతర ప్రాంతాలకు తరలించి, ఉపాధి పొందుతున్నా. నూతన పద్ధతి ద్వారా కుండలు తయారు చేస్తుండడంతో నా వారసులు కూడా కుండల తయా రీపై ఆసక్తి చూపుతున్నరు. దీంతో పాటు నా ఈ వృత్తి మరింత ఆధునికత సంపాదించుకోనున్నది.

**నమస్తే : ఆదాయం ఎలా ఉంది..?**

**మురళి :** పాత పద్ధతి ద్వారా కుండలు చేయడం చాలా కష్టంతో కూడుకున్న పని. ఈ విధానం ద్వారా కుండలు తక్కువ తయారయ్యేవి. దీని ద్వారా శ్రమ ఎక్కువ, ఆదాయం తక్కువ ఉండేది. ప్రభుత్వం అందించిన సాయం వల్ల ఆధునిక పద్ధతులతో నా కులవృత్తికి నూతన పోకడలోకి తీసుకెళ్లడంతో తక్కువ శ్రమతో రోజుకు 200 నుంచి 300 రూపాయల వరకు ఉపాధి పొందుతున్నా. ఉదయం, సాయంత్రం ఈ పని చేస్తూ మధ్యాహ్నం వ్యవసాయ పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నా. అడగకుండానే బీసీ బంధు ద్వారా నాకు సాయం అందజేసి, నా కుల వృత్తికి జీవం పోసిన తెలం గాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మా ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు రుణపడి ఉంటా.

## ఘనంగా జాతీయ న్యాయసేవా దినోత్సవం

గర్మిళ్ల, నవంబర్ 9 : మంచిర్యాల జిల్లా కోర్టులో గురువారం జిల్లా న్యాయాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించే దుకు, చట్టాలు న్యాయ సంబంధిత విషయా లపై అవగాహన కల్పించేందుకు, వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకునేందుకు, లోక్ అదాలత్ నిర్వహించేందుకు 1987లో లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్‌ను తీసుకువచ్చింద న్నారు. ఇది 1995, నవంబర్ 9న అమలు లోకి వచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జీ ఉదయ్‌కు మార్, ఫస్ట్‌క్లాస్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఉపనిషద్వని, మంచిర్యాల బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు కొత్త సత్తయ్య, ఉపాధ్య క్షుడు అనిల్ రాజ్, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

**లక్సెట్టిపేటలో..**

లక్సెట్టిపేట, నవంబర్ 9 : పట్టణంలోని బాలి కల ఉన్నత పాఠశాలలో గురువారం సాయంత్రం విద్యార్థులకు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతి థిగా లక్సెట్టిపేట సీనియర్ సివిల్ జడ్జి అర్పిత మారం రెడ్డి హాజరై, మాట్లాడారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచిం చారు. ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుం దని, అందుకు చట్టం కూడా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుకూరి సురేందర్, న్యాయవా దులు అక్కల శ్రీధర్, చాతరాజు మల్లికార్జున్, శివశంకర్, రవిరాజ్, గణేశ్, వితీత, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు


పార్టీలో చేరిన వారితో సిర్పూర్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

# మరోసారి ఆశీర్వదించండి..

- మారుమూల గ్రామాలను అభివృద్ధి చేస్తా
- సిర్పూర్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కోనప్ప
- బీఆర్ఎస్‌లో 200 మంది చేరిక

బెజ్జూర్, నవంబర్ 9 : మరోసారి ఆశీర్వదిస్తే.. మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కృషిచేస్తామని సిర్పూర్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రజలను కోరారు. మండలంలోని నాగె పల్లి గ్రామంలో గురువారం ఆయన మాట్లాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు తెలిపారు. గిరిజన తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి, వారి గ్రామాల్లో వారిదే పాలన అందించిన ఘనత బీఆ ర్ఎస్‌దేనని పేర్కొన్నారు. గూడెం–వంగెపల్లి రేవు వద్ద ప్రాణహితపై నిర్మించిన అంతర్రాష్ట్ర వంతె నతో మహారాష్ట్ర–తెలంగాణకు వ్యాపార, తదితర సత్సంబంధాలు ఏర్పడినట్లు తెలిపారు. బెజ్జూర్–సోమిని, సోమిని–గూడెం వరకు గతంలో మంజూరైన రోడ్లకు అటవీ శాఖ అనుమతులు రాకపోవడంతో చేపట్టని రోడ్లతో గిరి గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులను కలిసి వివరించామన్నారు. కానీ, ఇటీవల మొదటి విడుత అనుమతులు వచ్చాయని, మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే పూర్తిస్థాయిలో అనుమతులు తెప్పించి రవాణా సౌకర్యంలో భాగంగా రోడ్లు, వంతెనలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కేసీ ఆర్ హయాంలో పదేండ్లుగా జరిగిన అభివృద్ధి ప్రజలందరికీ తెలుసన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారి టీతో తనను గెలిపించాలని కోరారు. అనంతరం నాగెపల్లికి చెందిన కొడ్ప శంకర్ ఆధ్వర్యంలో 200 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ కోనప్ప గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పంద్రం పుష్పలత, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమ్రం మాంతయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ డోకె వెంకన్న, కో–ఆప్షన్ సభ్యుడు బషారత్ ఖాన్, సర్పంచ్ ఆలం మంగళ, మాజీ సర్పంచ్ లక్ష్మి, నాయకులు జావీద్ అలీఖాన్, కొడ్ప విశ్వేశ్వర్, తంగెడ్‌పల్లి మహేశ్, అమీరుద్దీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మ్యానిఫెస్టోకు ఆకర్షితులై చేరికలు

- బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగేశ్వర్‌రావు

అరిగెల ఆధ్వర్యంలో పార్టీలో చేరిన బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కుమ్రం వందన, నాయకులు

ఆసిఫాబాద్, నవంబర్ 9 : బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయ కులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు అన్నారు. బీజేపీ మహిళామోర్చా జిల్లా అధ్యక్షు రాలు కుమ్రం వందనతో పాటు పలువురు మహిళా నాయకులు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ పార్టీలో మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్, నాయకులు ముషీర్, గోపాల్ నాయక్, వెంకన్న, నిసార్, గొల్ల, తదితరులు పాల్గొన్నారు.